

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 319 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 16, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# పరిశ్రమలు.. పన్నులు !





పన్నులు ఎగ్గొడుతున్న పరిశ్రమలను మూసివేయండి

ప్రభుత్వ ఆదాయంపై వివరాలు తెలపండి

అనుమతులు లేని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

అనామతు పత్రాలతో ఆకాశమందేలా బిల్డింగులు నిర్మిస్తున్నారు.

ఏండ్ల కాలం పనులు చెల్లించని పరిశ్రమలు ఎన్నో కలవు

సామాన్య ప్రజలపై పన్నుల భారం పడడానికి ఇదే ప్రధాన కారణం

పరిశ్రమలతో ప్రభుత్వాల అనుబంధ ఒప్పందాలు ఎక్కడ పోతున్నాయి

పరిశ్రమలు మాత్రమే అభివృద్ధి చెందుతున్నాయి ఆస్తులు సంపాదించి పేడుతున్నాయి

ప్రజలకు ఒరిగిందేమి లేదు ప్రభుత్వాలకు లాభం చేకూర్చబడింది లేదు

నష్టాలన్నీ ప్రభుత్వం భరిస్తుంది లాభాలు యజమానులకు పోతున్నారు : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

ప్రభుత్వాలకు పన్నులు చెల్లించడంలో పరిశ్రమల యాజమాన్యం నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తుండడం అసమర్ధతను ప్రదర్శిస్తున్నట్లుగా ఉందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా విమర్శించారు. పలుదేశాలతో కుదుర్చుకుంటున్న పరిశ్రమల అనుబంధాల ఒప్పందాలతో తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందని భావిస్తున్న తరుణంలో ఆయా పరిశ్రమల కోసం కేటాయించబడుతున్న భూములలో లీజు ఒప్పందాలు, పరిశ్రమలు రావడంలో ఒప్పందాలు,పర్సంటేజ్ లో ఒప్పందాలు,టాక్సీల చెల్లింపులో ఒప్పందాలు రహస్యంగా ఉంచబడుతుండడం ప్రజలకు ఏ విధమైనటువంటి సమాచారం లేకపోతుండడం బాధాకరమన్నారు. రెండు లక్షల కోట్లకు పైన పెట్టుబడులు తెచ్చామని ప్రకటించిన ప్రభుత్వం ఆయా పరిశ్రమల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసినప్పటికీ పరిశ్రమల కోసం కేటాయిస్తున్న స్థలాలను అనుబంధ ఒప్పందాలను పరిశ్రమల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి లభించే ఆదాయం ఎలాంటి పద్ధతుల్లో లబ్ధి చేకూర్చబడుతుందో తెలంగాణ ప్రజలకు స్పష్టత లేదన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐటి పరిశ్రమలతో పాటు వివిధ పరిశ్రమలకు పెద్దపీట వేసి తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల రాబడులను అమాంతంగా పెంచిన

- మిగతా 2లో..

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పి.జి.ఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి



2

## మంత్రి శ్రీధర్ బాబుకు అంతర్జాతీయ గౌరవం



2



3

## భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

## ఆగని అక్రమ నిర్మాణం

కబ్జా భూమిలో కొనసాగుతున్న నిర్మాణాలు

మున్సిపల్ అధికారుల విచారణ నేర చరిత్రను తలపిస్తుంది

నిజాయితీని బొంద పెడుతూ అక్రమానికి సహకరిస్తున్న మున్సిపల్ అధికారి ఎవరు

యధేచ్ఛగా సహకరిస్తున్న పోలీస్ స్టేషన్ అధికారులు

క్రైమ్ నెంబర్ 464/2025 3/09/2025 విచారణ ఉన్నట్టా లేనట్టా....

కబ్జా భూమి వెనకాలా చోటామోటా నాయకుల బెదిరింపులు ఎక్కువవుతున్నాయి.

రాజకీయ అండ ఉంటే కబ్జాలో రాటుదేలవచ్చునా!.


అంతా తెలిసే కబ్జా నిర్వహిస్తున్నారు.


బాధితురాలు ఆకుల సబిత భర్త శ్రీనివాస్ కు తీరని అన్యాయం జరుగుతుంది.

రక్షణ కల్పించాల్సిన అధికారులే రాటుదేలిన కబ్జా చేయిస్తున్నారు.

బాధితురాలు ఆకుల సబితభర్త శ్రీనివాస్ గోడు పట్టించుకునే నాధుడే లేదు.







4

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# పరిశ్రమలు పన్నులు

మొదటి పేజీ తరువాయి



విషయం మనందరికీ తెలిసిందేనని తెలిపారు.గతంలో నిర్మించబడిన పరిశ్రమలు వ్యాపారస్తులకు వ్యాపార లావాదేవీలలో అత్యధికమైన లాభాలను చేకూర్చినప్పటికిని పరిశ్రమల పన్నులను చెల్లించడంలో యజమానులు నిర్లక్ష్యాన్ని అలసత్వాన్ని మొండి వైఖరిని ప్రదర్శిస్తూ ఎలాగూ ప్రభుత్వంతో అనుబంధం ఒప్పందాలు ఉన్నాయని టాక్సులు చెల్లించడం మర్చిపోతున్నారన్నారు.వాస్తవానికి ఒక్క హైదరాబాద్ ప్రాంతంలోనే అత్యధికంగా ప్రైవేట్ పరిశ్రమలు ఐటి పరిశ్రమలు ప్రభుత్వ పరిశ్రమలు నెలకొల్పబడి ఉన్నప్పటికిని వాటితో తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న ఆదాయం ఇప్పటివరకు లెక్కల రూపంలో ఎవరికి తెలియకుండా పోతుందన్నారు.కొంతమంది పరిశ్రమల యజమానులతో ప్రభుత్వాలు రహస్య వ్యాపారాలు చేస్తున్నాయని వాటి వల్ల పన్నుల రూపంలో ఆదాయం రూపంలో ప్రభుత్వానికి రావలసిన సొమ్ము మధ్యంతరంగా పక్కదారి పడుతూ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించబడుతుందని తెలంగాణ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.పరిశ్రమలు చెల్లిస్తున్న పన్నులను బట్టే ఆయా పరిశ్రమలకు ప్రతి సంవత్సరం అనుమతుల్లో మార్పులు చేయబడుతూ ఉంటాయని తెలుస్తున్నప్పటికీ కొన్ని పరిశ్రమంలోనైతే సంవత్సరాలు కాలం పాటు ప్రభుత్వానికి చాల్సిన టాక్సీలను చెల్లించకపోవడం భరించరాని మోసంలా భావించాల్సి ఉంటుందన్నారు.పరిశ్రమలు ఎప్పుడైనా ప్రభుత్వంపై ఆధారపడి వ్యాపారాలు చేసే ఆస్కారాలు ఉంటుండగా పెద్ద పెద్ద పరిశ్రమలకు పెట్టుబడుల రూపంలో చెల్లిస్తున్న సొమ్ములో నష్టం వాటిల్లుతుందని పరిశ్రమల యజమానులు ప్రభుత్వాలకు విన్నవించుకుంటూ ఉండడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో పరిశ్రమలకు పన్నుల మినహాయింపు కలిగిస్తుండడం అందులో భాగంగానే ట్రస్టులు ప్రైవేటు వైద్య ఆసుపత్రులు ఐటీ పరిశ్రమలు వ్యాపారంగ పరిశ్రమలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాల పరిశ్రమలకు పన్నుల రూపంలో మినహాయింపు జరుగుతుందని దానివల్లనే ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం పరిశ్రమల రూపంలో చెల్లించబడుతున్న వ్యాపారాల లావాదేవీలను వ్యాపారస్తులు చెల్లించాల్సిన టాక్సీలను రహస్యంగా ఉంచుతుండడం గమనించాలన్నారు. హైదరాబాదులో ఎక్కడ చూసినా పరిశ్రమ రంగానికి కొలువలేదని ముఖ్యంగా నేటి తెలంగాణ రాష్ట్రంలో బంగారం వ్యాపారస్తుల లావాదేవీలు ఆకాశానికి చేరిపోయాయని వాటిలో వ్యాపారస్తులు చెల్లించాల్సిన 27 శాతం జీఎస్టీ తోపాటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నలను ఎంతమంది గోల్డ్ వ్యాపారులు చెల్లిస్తున్నారో మున్సిపల్ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు ప్రభుత్వం ముఖ్య పెద్దలు ఆధారాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.నిజాయితీగా అన్ని పరిశ్రమలకు చెందిన వ్యాపారస్తులు సకాలంలో ప్రభుత్వానికి పనులు చెల్లించగలిగినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లాభంలో ఎంతో పై స్థాయికి చేరిపోతుందని అట్లా కాకుండా దినదిన గండంగా పరిశ్రమలు నడుస్తున్నాయని స్టాక్ మార్కెట్ రేటు తగ్గిపోతుందని ప్రభుత్వాలకు తప్పుడు సమాచారం ఇస్తూ వ్యాపార లావాదేవీలను గోప్యంగా ఉంచుతున్న పరిశ్రమల యజమానులు వ్యాపారం కొనసాగించడంలో లాభాలు పొందుకోవడంలో మాత్రం పైచేయిని సాధిస్తూ ప్రభుత్వం ద్వారా లీజుకు తీసుకున్న స్థలాలకు టాక్సీలు కట్టడంలో మాత్రం ఎక్కడికక్కడ నిర్లక్ష్యంతో కూడిన వెనుకడుగు వేస్తున్నారని చెప్పారు.సంస్థల యజమానుల ఆస్తులు ఎన్నో రేట్లు మెరుగు పరచబడుతుండగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే కూలీలు వ్యవసాయ కార్మికులు రైతులు కూలీ కార్మికులు ప్రభుత్వానికి పన్నులను చెల్లించడంలో ఎంతో నిజాయితీని ప్రదర్శిస్తూ ఎప్పటికప్పుడు టాక్సీలను చెల్లిస్తున్నారన్నారు.ఆస్తుల సంపాదనలో ముందుంటున్న వ్యాపారస్తులు,పరిశ్రమల యజమానులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను సంవత్సరాల తరబడి కట్టకుండా ఉంటుండగా అలా పేరుకుపోయిన టాక్సీలకు వడ్డీలతో సహా వసూలు చేయాల్సిన ప్రభుత్వాలు అసలు పన్నులను మినహాయింపు కేటాయిస్తూ ప్రభుత్వ ఆర్థిక స్తోమతను మెరుగుపరచాల్సింది పోయి దివాలా తీయడానికి పరోక్షంగా కారకులవుతున్నారని తీవ్రంగా విమర్శించారు.ఆస్తులకు నష్టం జరుగుతున్నప్పుడు ప్రభుత్వ ఆస్తులు అనుకున్న స్థాయిలో పెరగకుండా ఆర్థిక సంక్షోభం ఏర్పడుతున్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల టాక్సీలను అనుకున్న స్థాయిలో వసూలు చేయగలిగితే ప్రభుత్వ సంపదకు తిరుగుండదని గుర్తు చేశారు.ఒకవైపు పరిశ్రమల కోసం లీజుకు తీసుకుంటున్న స్థలాలలో పరిశ్రమల యజమానులు అనుమతులతో కూడిన పర్మిషన్ను మినహాయిస్తూ ఎక్కువ మొత్తంలో భూమిని పరిశ్రమల కోసం వాడుకుంటూ రోడ్లను పార్కులను ఇతరత్రా స్థలాలను కలుపుకొని పరిశ్రమలను ఏర్పాటు చేస్తుండగా వాటన్నిటికీ మినహాయింపులు కల్పిస్తున్న ప్రభుత్వం పన్నులను వసూలు చేయడంలో మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తుందని నిలదీశారు.తెలంగాణ సంపదకు ఆస్తికర్తలుగా ఉంటున్న పెద్దలందరూ తక్షణమే పన్నులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని లేనిపక్షంలో ప్రభుత్వం పన్నులు చెల్లించని ప్రతి పరిశ్రమకు అధికారిక నోటీసులు పంపిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడకూడదని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ప్రైవేట్ బ్యాంకు మేనేజర్లు పరిశ్రమల యజమానులు ప్రభుత్వాన్నితో కుదుర్చుకున్న ఒప్పందాలను బట్టి వేలకోట్ల రూపాయలు పరిశ్రమలు పెట్టుబడుల కోసం లోన్లు మంజూరు చేస్తుండగా వాటన్నింటిని చెల్లించకుండా ప్రభుత్వంపై భారం వేస్తూ తప్పించుకుంటున్నారని విమర్శించారు.అత్యధికంగా ఆస్తులు పెంచుకుంటున్న యజమానులు కూడా ప్రభుత్వాలకు బ్యాంకులకు రుణాలను చెల్లించకుండా తప్పటడుగులు వేస్తూ వ్యాపారాలు చేస్తే ప్రభుత్వానికి ప్రజలకు జరిగే మెలేందని నిలదీశారు.ముఖ్యంగా వ్యాపారాలలో కాంట్రాక్టు టెండర్లలో ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు గానీ నాయకులు గానీ మంత్రులు గాని ముఖ్య సలహాదారులు గాని వాళ్ల వాళ్ల బంధువులు గాని ఎవరైనా ఉన్నట్లయితే వాళ్లతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలను ఒప్పంద పత్రాలను పర్సంటేజీలు లావాదేవీలను ప్రభుత్వానికి రావలసిన ఆదాయం సొమ్ములను ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ప్రజాక్షేత్రంలో పొందుపరిచి ప్రభుత్వం నిజాయితీని కనపరచాలని కోరినారు.పాలకులే వ్యాపారకర్తలుగా వ్యాపారకర్తలే నాయకులుగా నాయకులే మంత్రులుగా మంత్రులే వాళ్ల వాళ్ల కుటుంబీకులను పరిశ్రమల యజమానులుగా కొనసాగిస్తూ ప్రభుత్వ పాలనకు సహకరిస్తున్నామని తెలపడంలో ఆంతర్యాలు ఏమిటో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.నిజానికి ప్రస్తావించాల్సి వస్తే వ్యాపారస్తులు ఎప్పుడు నాయకత్వంలో ఉండకూడదని అలాంటిది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులు ప్రజాప్రతినిధులు ఎంతమంది వ్యాపారస్తులతో రహస్య ఒప్పందాలకు కుదురుచుకొని పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టుకుంటున్నారో పరోక్ష వ్యాపారాలు చేస్తున్నారో దాంతోపాటు కొంతమంది నాయకులైతే వాళ్ల వాళ్ల కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా పరిశ్రమలను పెట్టించి పెట్టుబడులు పెట్టిస్తున్నారో వాటన్నిటి వివరాలు తెలంగాణ ప్రజలకు క్షుణ్ణంగా తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఇందులో భాగంగా "సినీ" పరిశ్రమకు చెందిన నిర్మాతలు "సినీ" పరిశ్రమ పెద్దలు ప్రభుత్వ అనుమతులలో ఎన్నో రాయితీలు పొందుతున్నప్పుడు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను మాత్రం పూర్తి స్థాయిలో చెల్లించడానికి కావలసినంత వెసులుబాటును వెతుక్కుంటున్నారు తప్ప ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ ఉన్న పన్నులన్నింటినీ చెల్లించి ప్రభుత్వం రుణం తీర్చుకోవడంలో కృతజ్ఞతలు కనపరచకపోవడం కఠినమైన మోసవరంగా భావించాలన్నారు.పరిశ్రమల యజమానులైన వ్యాపారస్తులైన సినీ పరిశ్రమ నిర్మాతలైన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు వ్యాపారాలు కొనసాగిస్తున్న ప్రతి ఒక్కరు పాత బకాయిలను మొదలుకొని ప్రస్తుత బకాయిల వరకు తూచా తప్పకుండా పనులు చెల్లించి వాళ్ల వాళ్ల బాధ్యతను నెరవేర్చగలిగినప్పుడే వాళ్ల బాధ్యత నెరవేర్చుడం గలిగిన వారవుతారని.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు పన్నులను పూర్తిస్థాయిలో చెల్లించిస్తున్న ఆయా పరిశ్రమలకు మాత్రమే రినివల్స్ గాని అనుమతులను గాని మంజూరు చేయాలని దానితోపాటు ఒకే వ్యాపారస్తులు ఎక్కువ పరిశ్రమలలో యజమానులుగా ఉండకుండా తగు జాగ్రత్తలు చేపడుతూ నిజాయితీతో కూడిన నిష్పక్షతతో కూడిన పారదర్శకతతో కూడిన నిబద్ధతతో కూడిన వ్యాపారాలు చేసే యజమానులతో పాటు పన్నులు చెల్లించే పరిశ్రమలను మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో కొనసాగించాలని మిగతా వాటన్నింటినీ ఉన్నపాటుగా అనుమతులు రద్దు చేస్తూ ఒప్పందాలను రద్దు చేస్తూ నిజాయితీని కనపరచాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని తెలియజేశారు.సామాన్యులకు ఒక న్యాయం ధనికులకు ఉపన్యాయం వ్యాపారస్తులకు ఒక న్యాయం పరిశ్రమ యజమానులకు ఒక న్యాయం అనే విధంగా కాకుండా ప్రభుత్వం విధిస్తున్న నియమాలు ప్రతి ఒక్కరికి ఒకే రకంగా పనిచేస్తాయని ప్రభుత్వానికి పన్నులు చెల్లించడంలో పేదా ధనిక భేదం ఏం లేదని తెలియజేస్తూ పన్నులను చెల్లించే యజమానులకు రహస్యంగా పైరవీలు చేస్తున్న నాయకులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఒక్క హైదరాబాద్ ప్రాంతంలోనే వందల సంఖ్యలో పరిశ్రమలు నెలకొడపబడి ఉంటుండగా కేవలం పరిశ్రమల ద్వారా మాత్రమే లక్ష కోట్లకు పైన ఆదాయం రావాల్సి ఉంటుందని అలాంటి ఆదాయాన్ని వసూలు చేయడంలో ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, సానుభూతిని చూపించకూడదని, బంధుప్రీతిని ప్రదర్శించకూడదని, మరొకసారి హెచ్చరించారు.రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రం అప్పులతో కూడిన రాష్ట్రంగా చేర్చబడి ఆర్థిక వ్యవస్థలో వెనుకబాటుతనంలో కూరుకుపోతుండగా ఇప్పటికైనా ముందుచూపుతో కూడిన జాగ్రత్తలు కనపరచాలని ప్రభుత్వ తలసరి ఆదాయాన్ని పెంపొందిస్తూ ప్రజలకు సమాన పరిపాలన అందించాలని తెలిపారు.

# ఆర్ఓఆర్ చట్టం 2025లో సాదా బయానామ భూములకు పట్టాలు ఇవ్వాలి

## అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్

**హన్మకొండ జిల్లా (హసన్‌పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్‌పర్తి మండలం భీమారం చింతగట్టు క్యాంపులో అసైన్డ్ భూమి సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది కలకోటి మహేందర్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనమైన 42 గ్రామాల రైతులు తీవ్రమైన భూసమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన భూములు ఇప్పటికీ పట్టాలు లేకుండా పెండింగ్‌లో ఉన్నాయని, గతంలో ధరణి వెబ్ పోర్టల్, ప్రస్తుతం భూభారతి పోర్టల్ ద్వారా కూడా వీటికి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. భూములు పట్టాలు కాకపోవడంతో రైతులు అమ్మకాలు, కొనుగోళ్లు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, భూములపై హక్కులు లేకపోవడం వల్ల సివిల్ వివాదాలు



పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు ఈ అంశంపై స్పందించాలని కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్ఓఆర్ చట్టం 2025లో ఈ 42 విలీన గ్రామాల రైతులకు సాదా బయానామల ఆధారంగా పట్టాలు జారీ చేసి, తెలంగాణ పట్టాదారు పాస్‌బుక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల రవీందర్ (మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు), మాట్ల మురళి, కలకోట్ల పవన్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పి.జి.ఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి**



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బుధవారం పరామర్శించారు. దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా కాజీపేట ప్రశాంత్ నగర్ సమీపంలోని పిజిఆర్ గార్డెన్ లో బుధవారం మాతృ యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, రఘువీర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ప్రజా ప్రతినిధులు ఇతర ప్రముఖులు హాజరు కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

**హెలికాప్టర్ లో హైదరాబాద్ నుండి..**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగారు. దొంతి మాధవ రెడ్డి ని పరమార్శించేందుకు హెలికాప్టర్ ద్వారా ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న సీ.ఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్.నాగరాజు, గండ్ర సత్యనారాయణ, యశశ్విని రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్. సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీ.జీ ఎన్పీడీసీఎల్ సీ.ఎం.డీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి రోడ్డు మార్గం లో పీ.జీ.ఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ట్స్ కళాశాల మైదానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే లు చేరుకున్నారు.

**తిరిగి హైదరాబాద్ కు హెలికాప్టర్ లో బయలుదేరిన సీఎం, తదితరులు..**

వరంగల్ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించిన అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి హెలికాప్టర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి బయలుదేరారు. హెలిపాడ్ వద్ద మంత్రులు అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్. నాగరాజు,యశశ్విని రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, ఎన్పీడీసీఎల్ వరుణ్ రెడ్డి, తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అంతర్జాతీయ గౌరవం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ధర్మపురి శ్రీధర్ బాబుకి అరుదైన అంతర్జాతీయ గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడే ఆస్బిటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025లో కీలక ఉపన్యాసం చేయాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించింది. ఈ ఆహ్వానాన్ని ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ స్వయంగా మంత్రి శ్రీధర్ బాబుకు అందజేశారు. ఈ సదస్సులో పాల్గొనమని ఆహ్వానం అందుకున్న దేశంలోని ఏకైక మంత్రిగా శ్రీధర్ బాబు నిలిచారు. ఈ గౌరవం తెలంగాణ రాష్ట్రానికి లభించిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత లైఫ్ సైన్సెస్ రంగం వేగంగా అభివృద్ధి చెందిందని పరిశ్రమల నిపుణులు పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరం ప్రపంచవ్యాప్తంగా జీనోమ్ వ్యాలీ"గా గుర్తింపు పొందడంలో తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కీలక పాత్ర పోషించాయి. మంత్రి శ్రీధర్ బాబు పరిశ్రమల అభివృద్ధి, బయోటెక్, ఫార్మా మరియు ఇన్నోవేషన్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల రాష్ట్రం దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కూడా లైఫ్ సైన్సెస్ హబ్గా ఎదుగుతోందని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని 50కి పైగా దేశాల నుండి ప్రముఖ శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, పాలసీ మేకర్లు పాల్గొనే ఈ సదస్సులో తెలంగాణ ప్రతినిధిగా మంత్రి శ్రీధర్ బాబు హాజరుకానున్నారు. ఆయన రాష్ట్రంలోని బయోటెక్ విధానాలు, పరిశోధనా కేంద్రాల ప్రగతి, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ అవకాశాలపై వివరణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ౹ తెలంగాణను ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో నిలిపే దిశగా ఇది మరో చారిత్రాత్మక ఘట్టం. ఈ గౌరవం తెలంగాణ ప్రజలందరికీ చెందింది. రాష్ట్రం పరిశ్రమలు, ఇన్నోవేషన్, పరిశోధనల కలయికలో ముందంజలో ఉంటుందని ఈ ఆహ్వానం నిరూపిస్తోంది," అని అన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి ప్రాధాన్యత లభించడం ద్వారా రాష్ట్రం సాంకేతిక, పరిశ్రమల, ఆరోగ్య రంగాల్లో మరింత పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు.

# బీజేపీ కార్పొరేటర్ ఇంట్లో పేకాట శిబిరం

**భర్తతో పాటు 10 మంది అరెస్ట్**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ నగరంలో సంచలనంగా మారిన పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన బీజేపీ కార్పొరేటర్ గుజ్జుల వసంత ఇంట్లో చోటుచేసుకుంది. సూచనల మేరకు సుబేదారి కనకదుర్గ కాలనీలోని గుజ్జుల వసంత నివాసంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో కార్పొరేటర్ భర్త గుజ్జుల మహేందర్ రెడ్డితో పాటు మరో 10 మంది వ్యక్తులు (ముగ్గురు మహిళలు సహా) పేకాట ఆడుతున్నట్లు గుర్తించి వారిని అరెస్టు చేశారు. పోలీసులు అక్కడి నుండి ?60,000 నగదు, 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పేకాటలో పాల్గొన్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నగర పరిధిలో ఇలాంటి అక్రమ శిబిరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. సమాజంలో అక్రమ కార్యకలాపాలకు చోటు ఉండదు. ఇలాంటి వారిపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తాం అని పోలీస్ వర్గాలు స్పష్టం చేశాయి.



## విద్యార్థుల ప్రతిభాభివృద్ధే లక్ష్యం : డీఈఓ వాసంతి



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రతిభాభివృద్ధి, పాఠశాలల పనితీరును మెరుగుపరచడమే లక్ష్యంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి అధికారిక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 100 శాతానికి చేరుకోవడం, అచీవ్‌మెంట్ టెస్టులు (సాట్) సమర్థవంతంగా నిర్వహించడం, బోధనలో నాణ్యత పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె అన్ని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అక్టోబర్ 24న సాట్ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేయాలని, ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరును నిర్ధారించేందుకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సమీక్షలో జిల్లాలోని 105 పాఠశాలలు 100 శాతం హాజరు సాధించాయని, మిగతా పాఠశాలలు కూడా అదే స్థాయిని చేరుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు కోసం బోధనా విధానాన్ని పునఃపరిశీలిస్తూ, ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళిక ప్రకారం బోధనను కొనసాగించాలని, విద్యార్థుల్లో సైన్స్, గణితం, తెలుగు, ఇంగ్లీష్ పట్ల ఆసక్తి కలిగేలా పాఠ్య బోధన జరగాలని సూచించారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక మార్గదర్శక శిక్షణ ఇవ్వాలని, తక్కువ ప్రతిభగల విద్యార్థుల కోసం సబ్జెక్ట్ వైజ్ ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని డీఈఓ డి. వాసంతి తెలిపారు. విద్యార్థుల ప్రతిభతోనే పాఠశాలల గౌరవం పెరుగుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తమ పాత్రను సమగ్రంగా నిర్వర్తించాలి అని డీఈఓ వాసంతి పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల అకాడమిక్ ప్రగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక మానిటరింగ్ బృందాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## బి.ఆర్.ఎస్ పార్టీలో చేరికలు



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అందుకే ప్రజలు కే.సీ.ఆర్ ను కోరుకుంటున్నారని బి.ఆర్.ఎస్ పార్టీ కి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు హనుమకొండ రాంనగర్ లోని ఆయన స్వగృహంలో బుధవారం గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీనేత టి.పి.సి.సి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తో పాటు పలువురు బి.ఆర్. ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బి.ఆర్.ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ ప్రెసిడెంట్ సాంబయ్య నాయక్ 55 వ డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి మాజీ ఎం.పీ.పీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో 37 మందికు జరిమానా :నలుగురికి జైలు శిక్ష

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ట్రాఫిక్ పోలీసులు సోదాలు నిర్వహించి 37 మందిని పట్టుకున్నారు. ఈ డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. పట్టుబడిన 37 మందిని మేజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ ఎదుట హాజరు పరిచారు. విచారణ అనంతరం మొహమ్మద్ రఫీ (ఎల్.బి నగర్), సయ్యద్ అబ్బాస్ (మండి బజార్), గజ్జి మాధుకర్ (పసరుగొండ), చోగా రాం (రాజస్థాన్ బర్మర్)అనే నలుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా, వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగతా 33 మందికి మొత్తం ?29,900 జరిమానా విధించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి రూ. 1,500 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. సుజాత పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ ం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు, ప్రాణనష్టం జరుగుతున్నాయి. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి అని హెచ్చరించారు.

## భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**మంచిర్యాల జై భీమ్ న్యూస్**

బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు కల్పన (28) అనే మహిళ పురుగుమందు తాగి మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దాదాపు 12 ఏళ్ల క్రితం గంభీరావుపేటకు చెందిన శేఖర్‌తో కల్పన వివాహం జరిగింది. వివాహానంతరం దంపతుల మధ్య తరచూ తగాదాలు జరుగుతుండటంతో కల్పన కొంతకాలంగా పుట్టింట్లో ఉంటోంది. ఇటీవల పంచాయితీ నిర్వహించగా, ఆమెను తిరిగి భర్త వద్దకు పంపినట్లు తెలిసింది. అయితే కుటుంబ సమస్యలు కొనసాగడంతో సోమవారం కల్పన పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి దేవక్క పోలీసులకు ఫిర్యాదు చేస్తూ నా కూతురిని భర్త వేధింపుల వల్లే చంపేశాడు అని ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బి.జె.పి విధానాలు కార్మిక వర్గానికి నష్టం

**యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి**
**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**
**సి.ఐ.టి.యు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**







**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కేంద్రంలో బి.జె.పి అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధాన వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని సి.ఐ.టి.యు రాష్ట్ర కార్యదర్శి రాగుల.రమేష్ అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మసీ సెమినార్ హాలులో తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) 2వ మహాసభ ఆకుతోట. రా%శీ%చందర్, ఈ. శోభన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన రాగుల.రమేష్ మాట్లాడుతూ 11 సంవత్సరాల బిజెపి పాలనలో మతోన్మాద కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఉద్యోగ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడులను తీసుకువచ్చి కార్మిక హక్కులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ హరించి వేశారని తీవ్రంగా విమర్శించారు, పాత 26 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని 25 కోట్ల మంది సమ్మె చేస్తే దానిని బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించేంతవరకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీలలో కార్మిక హక్కులు అమలు కావడం లేదని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులతో భర్తీ చేయాలని అప్పటివరకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆల్ యూనివర్సిటీస్ జాతీయ ఉపాధ్యక్షులు పుల్ల. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ కార్మికులు ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఆయన అన్నారు. పాలకవర్గాలు కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తగు నిర్ణయాలు చేయాలని ఆయన సూచించారు. యూనివర్సిటీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ను పెంచాలని ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ మహాసభలో యూనివర్సిటీస్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు. రవి ఉపాధ్యక్షులు కచ్చుకాయల చిరంజీవి యూనియన్ ప్రధాన కార్యదర్శి దేశిని.రవికుమార్ యూనియన్ నాయకులు రాజేందర్, దామెర.రణధీర్,పల్లం. రాజు, శోభ, మేకల. శ్రీనివాస్,లక్ష్మి,ఈ.సందీప్, ఎం. శ్రీనివాస్, జి రవీందర్ డి. కృష్ణ, బి. కిషన్లతో పాటు యూనివర్సిటీ ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**త్వరలో అక్రిడిటేషన్ పాలసీ**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

## ప్రేమ పేరుతో మోసం

**గర్భస్రావం సమయంలో మహిళ మృతి**





**రంగారెడ్డి, జై భీమ్ న్యూస్**

ప్రేమ పేరుతో ఓ మహిళను మోసం చేసి గర్భవతిని చేసిన హోంగార్డు అబార్షన్ చేయించే ప్రయత్నంలో ప్రాణాంతక పరిణామం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ం శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న హోంగార్డు మధుసూదన్ ప్రేమ పేరుతో మౌనిక (29) అనే మహిళను మోసగించి గర్భవతిని చేశాడు. ఆ విషయం బయటపడకూడదన్న ఉద్దేశంతో మధుసూదన్ ఆమెకు అబార్షన్ చేయించేందుకు ప్రయత్నించాడు. అందుకోసం మౌనికను స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ పద్మజ వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ గర్భస్రావం ప్రక్రియలో వైద్యం వికటించడంతో మౌనికకు తీవ్రమైన రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హోంగార్డు మధుసూదన్, ఆర్ఎంపీ డాక్టర్ పద్మజలను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రేమ పేరుతో మోసం చేసి ఇలాంటి ఘోర పరిణామానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, అని శంషాబాద్ పోలీస్ అధికారులు తెలిపారు.

## దొంతి కాంతమ్మ స్మారక కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీ.ఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎ.ఐ.సి.సి సభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి గారైన దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా, నేడు ఆమె స్మారక కార్యక్రమం హన్మకొండ జిల్లా వడ్డేపల్లి పి.జె.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించగా ఈ కార్యక్రమానికి గౌరవ తెలంగాణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐ.పీ.ఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు కార్యక్రమంలో నగర మేయర్ సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన ఆచార్య డాక్టర్.కట్ల రాజేందర్

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు ఆచార్య రాజేందర్ కట్ల ప్రతిష్టాత్మక ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఒక సంవత్సరం కాలానికి ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ నగరంలో అక్టోబర్ 12,13, 2025 తేదీలలో జరిగిన ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్వాహకులు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆచార్య రాజేందర్ ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్, వరంగల్ చాప్టర్ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య రాజేందర్ ను హృదయపూర్వకంగా అభినందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఆగని అక్రమ నిర్మాణం

**కబ్జా భూమిలో కొనసాగుతున్న నిర్మాణాలు మున్సిపల్ అధికారుల విచారణ నేర చరిత్రను తలపిస్తుంది**
**నిజాయితీని బొంద పెడుతూ అక్రమానికి సహకరిస్తున్న మున్సిపల్ అధికారి ఎవరు యథేచ్ఛగా సహకరిస్తున్న పోలీస్ స్టేషన్ అధికారులు**
**క్రైమ్ నెంబర్ 464/2025 3/09/2025 విచారణ ఉన్నట్టా లేనట్టా....**
**కబ్జా భూమి వెనకాలా చోటామోటా నాయకుల బెదిరింపులు ఎక్కువవుతున్నాయి.**
**రాజకీయ అండ ఉంటే కబ్జాలో రాటుదేలవచ్చునా!.**
**అంతా తెలిసే కబ్జా నిర్వహిస్తున్నారు.**
**బాధితురాలు ఆకుల సబిత భర్త శ్రీనివాస్ కు తీరని అన్యాయం జరుగుతుంది.**
**రక్షణ కల్పించాల్సిన అధికారులే రాటుదేలిన కబ్జా చేయిస్తున్నారు.**
**బాధితురాలు ఆకుల సబితభర్త శ్రీనివాస్ గోడు పట్టించుకునే నాధుడే లేడు.**

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

భూహక్కుదారుల వినతి పత్రాలను విచారించకుండా తిరస్కరిస్తున్న మున్సిపల్ అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆకుల సబిత భర్త శ్రీనివాస్ కోరుతున్నారు.కబ్జా భూమిలో కమ్మని నిర్మాణం అనే వార్తను పరిగణలోనికి తీసుకొని విచారించాల్సిన మున్సిపల్ అధికారులు భూ హక్కుదారులకు ఉన్నటువంటి ఆధారాలను వాళ్లకు అనుగుణంగా జారీ చేయబడిన కోర్టు ఉత్తర్వులను పరిగణలోనికి తీసుకొని సహకరించాల్సింది పోయి ఫైల్ నెంబర్ ఈ-315523/జి డబుల్ ఎంపీ/సర్కిల్ 2/టౌన్ ప్లానింగ్ /2025 దివి 09/10/2025న ఆధారంగా భూహక్కుదారులకు తీవ్ర అన్యాయం చేస్తూ డిప్యూటీ కమిషనర్ రవీందర్ కాజీపేట్ సర్కిల్ 2 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ భూ హక్కుదారులు పెట్టుకున్న వినతి పత్రాలు వివిధ తేదీలకు 29/04/2016,12/09/2025,09/10/2025 గాను ఇరుగు వర్గాలకు నోటీసులు మంజూరు చేస్తూ విచారించాల్సిన డిప్యూటీ కమిషనర్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట్ సర్కిల్ 2 అధికారి.నోటీసులు జారీ చేయకుండా విచారించకుండా నేరుగా భూహక్కుదారుల వినతి పత్రాలను తిరస్కరిస్తూ సర్కులర్ విడుదల చేయడం మున్సిపల్ చట్టాలకు విరుద్ధమని తెలిసినప్పటికీ కబ్జానిర్మానానికి సహకరించడం కోసమే ఇంతటి అఘాయిత్యానికి పాల్పడినట్లుగా తను విడుదల చేసిన సర్కులర్ తెలియజేస్తుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతటి విచిత్రం అంటే ఓఎస్ నెంబర్ 393/2016 కోర్టు కేసు నడుస్తుందని పిటిషన్ తిరస్కరిస్తున్నట్లు లేఖలో పొందుపరిచిన డిసి రవీందర్ ప్రస్తుతం కబ్జా నిర్వహిస్తున్న గుంటి శ్రీనివాస్,గుంటి స్వప్న, కోర్టు కేసులకు విరుద్ధంగా కలెక్టర్ ఆర్డిఓ నివేదికలకు విరుద్ధంగా వాళ్లకు భూమి అమ్మిన వ్యక్తులకు పంపకాల హక్కులలో లేని సర్వే నెంబర్ 87/2ను తప్పుదుగా కొనుగోలు చేసుకుని జిల్ల కోర్టులో హైకోర్టులో ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న వ్యక్తుల కేసులు డిస్మిస్ చేయబడనప్పటికి మున్సిపల్ అధికారులు ఇరు వర్గాలకు చెందిన భూపత్రాలను ఏమాత్రం పరిశీలించకుండా కబ్జా భూమికి సహకరిస్తున్నారని ఆకుల సబితా భర్త శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు.2016 నుండి కోర్టు కేసు నడుస్తుందని ఆర్డర్లో పొందుపరిచిన డిప్యూటీ కమిషనర్ రవీందర్ కబ్జానిర్మానం చేపడుతున్న గుంటి శ్రీనివాస్,గుండె స్వప్నలతో ములకతై పర్మిషన్ నెంబర్ 385481/జి డబుల్ ఎం1664/2024 దివి12/04/2024 న అక్రమంగా ఏకపక్షంగా బిల్డింగ్ అనుమతి మంజూరు చేయబడినదని ఇది అనధికార పద్ధతిలో కట్టబడుతున్న నిర్మాణం కాదని తనకు తనే నిర్ధారిస్తూ లేఖలో పేర్కొనడం జరిగిందని బాధితులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.2016 నుండి కేసు నడుస్తున్నప్పుడు 2024లో కేసు ఆధారం పరిశీలించకుండా అక్రమ పద్ధతిలో లేని భూమికి అనుమతులు ఎలా మంజూరు చేశారో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ రవీందర్ బహిరంగంగా తెలియజేయాలని భూ బాధితులు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు క్రైమ్ నెంబర్ 464 /2025 దివి 03/09/2025 న హన్మకొండ పోలీస్ అధికారులు గుంటి శ్రీనివాస్ గుంటి స్వప్నలపై కేసు నమోదు చేయగా వాటిని ఏమాత్రం పరిశీలించకుండా పట్టించుకోకుండా పరిగణలోనికి తీసుకోకుండా మున్సిపల్ శాఖ అధికారి డిసి రవీందర్ భూహక్కుదారులు పెట్టుకున్న ఆర్జీ పత్రాలను విచారించకుండా పోలీస్ కేసును పరిగణలోకి తీసుకోకుండా నేరుగా భూహక్కుదారుల వినతి పత్రాలను తిరస్కరిస్తూ కోర్టులో తేల్చుకోండి అని తెలుపడంలో ఆంతర్యమేమిటో వెల్లడించాలని ఆకుల సబిత భర్త శ్రీనివాస్ డిమాండ్ చేస్తున్నారు.మౌఖిక మోఖ విచారణ జరపకుండా అనుమతులు ఎలా మంజూరు చేశారో మున్సిపల్ అధికారులు తెలియజేయాలన్నారు.పోలీస్ అధికారులు మున్సిపల్ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.అధికారం చేతిలో ఉంది కదా అని ఎలా పడితే అలా ఉత్తర్వులను ఇవ్వడమే కాకుండా జబర్దస్ గా అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న తీరును హన్మకొండ సమాజం తీవ్రంగా తప్పుపడుతుందని బాధితులు మొత్తుకుంటున్నారు.ఇలా ఉండగా హన్మకొండ ఏసిపి నరసింహారావు ఇరు వర్గాల భూపత్రాలను వినతి పత్రాలను క్షుణ్ణంగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి తదుపరి పోలీస్ స్టేషన్కు సిఫారసు చేస్తూ స్టేషన్ అధికారులకు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎవరి పత్రాలు సరైనవో వాళ్ల న్యాయం జరిగేలా ఆజ్ఞాపిస్తూ కోర్టు ఆర్డర్లను రెవెన్యూ ఆధారాలను పరిగణలోకి తీసుకుంటూ న్యాయం వైపు సహకరించాలని కఠినంగా ఆజ్ఞాపించగా భూపత్రాలను కోర్టు కేసుల ఆధారాలను పరిశీలించిన హన్మకొండ పోలీస్ అధికారులు కేసు కట్టి క్రైమ్ నెంబర్ 464 /2025 ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.అదే క్రమంలో కేసు నడుస్తుండగా మద్యంతరంగా రెండంతస్తులు భవనాన్ని నిర్మించడంలో ఆంతర్యం ఏమిటని భూహక్కుదారులు విస్తుపోతున్నారు.న్యాయం వైపు రక్షణ కల్పించాల్సిన అధికారులు నిలబడాల్సిన అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రజా ప్రతినిధి ఒత్తిడితో కబ్జా నిర్మాణం చేపడుతున్న భూమికి సహకరిస్తున్నారని బాధితులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు.భూ హక్కులకు కావలసిన అన్ని ఆధారాలు అన్ని పత్రాలు కోర్టు కేసులలో అనుకూలమైన ఉత్తర్వులు ఉన్నప్పటికీ చివరకు పోలీస్ సైడ్ కలిగి ఉన్నప్పటికిని అక్రమంగా కట్టబడుతున్న నిర్మాణం మాత్రం ఎక్కడా ఆగకుండా చకచకా జరిగిపోతుండడం అది కూడా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడి విచారణ సాగుతుండగా నిర్మాణం చేస్తుండడం ముమ్మాటికి రాజకీయ పెత్తనం రాజకీయ ఒత్తిడేనని బాధితులు ఆరోపిస్తున్నారు.హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆకుల శ్రీనివాస్ ఎంతో కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని తన సతీమణి ఆకుల సబిత పేరు మీద జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు నిర్ధారించిన పార్టిషన్ భూహక్కుల ఆధారంగా శ్రీరామ కాలనీ పోచమ్మ కుంట సర్వేనెంబర్ 87/2లో 285 గజాల విస్తీర్ణాన్ని కొనుగోలు చేసుకోగా అందులో దౌర్జన్యంగా కబ్జాల నిర్వహిస్తున్నారని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని అట్టి భూమికి లోను కూడా తీరలేదని ఎంతో బాధపడుతూ ఎంతో వేదన పడుతూ తన భూమి కబ్జా చేస్తున్న వ్యక్తులను అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులను వాళ్లకు సహకరిస్తున్న చోట మోటా రాజకీయ నాయకులతో పాటు పెద్ద ఎత్తున ఒత్తిళ్లు చేస్తున్న రాజకీయ నాయకులను గుర్తించి వాళ్ల పైరవీలను అన్నిటిని తోసిపుచ్చుతూ మాకు న్యాయం చేయాలని భూ హక్కుదారులు ఆకుల సబిత భర్త శ్రీనివాస్ వేడుకుంటున్నారు.




# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 3.15 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. జిల్లాలో 258 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. కాగా, జిల్లాకు 1200 అదనపు టార్పాలిన్లు కేటాయించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంటదివెంట ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని హితవు పలికారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ, ఇంచార్జి డీఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వైద్యసేవల్లో నిర్లక్ష్యం సహించం। జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు





**వరంగల్ జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు అధ్యక్షతన వైద్యాధికారులు, పల్లె దవాఖానా వైద్యులు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డా. సాంబశివరావు మాట్లాడుతూ – అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ, చికిత్సల వివరాలు పోర్టల్‌లో అప్డేట్ చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. బాధ్యతల పట్ల నిర్లక్ష్యం చూపిన సిబ్బంది పట్ల పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో సామ్, మామ్ పిల్లలను గుర్తించి, వారికి తగిన చికిత్సలు అందించాలన్నారు. అందుబాటులో లేని వైద్యాన్ని ఉన్నత ప్రభుత్వ దవాఖానాలకు పంపించి చికిత్స అందేలా చూడాలని సూచించారు. ఐసిడిఎస్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పోర్టల్‌లో ఫలితాలను నిరంతరం అప్డేట్ చేయాలని ఆదేశించారు. మాతా–శిశు ఆరోగ్య కార్యక్రమాలను ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారుల వరకు నిరంతరంగా పర్యవేక్షించి సేవల్లో లోపాలు లేకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ప్రోగ్రాం అధికారి ఆయా కార్యక్రమాలను క్రమం తప్పకుండా మానిటరింగ్ చేసి ఫలితాలను సాధించాలి అని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం చేసిన వారిపై సీసీసీ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డా. రవీందర్, డా. ఆచార్య, వైద్యాధికారులు, పల్లెదవాఖానా వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కే.యూలో త్వరలో ఫేస్ రేకగ్నిషన్ అటెండెన్స్ అమలు

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం లోని బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు త్వరలో "పేస్ రెకగ్నిషన్ అట్టేడేన్స్" అమలుకు తీసుకోని వస్తునట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం వెల్లడించారు, నేడు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తో కమిటీ హాల్ లో జరిగిన ప్రిన్సిపాల్ ల సమావేశం లో దీని గురుంచి చర్చించినట్టు ఆచార్య రామచంద్రం వెల్లడించారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే వేడుకలు

**చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**





**హనుమకొండ జిల్లా (చర్లపల్లి) జై భీమ్ న్యూస్**

మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి మరియు ప్రపంచ హస్తప్రక్షాళన దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే) పురస్కరించుకుని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ద్వంద్వ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు కలాం స్ఫూర్తిదాయక సూక్తులు, ప్రసంగాలు, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో పాల్గొని ఆయన ఆలోచనలకు ప్రతిధ్వనిగా నిలిచారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, డా. కలాం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకం అని, విద్య ద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని వివరించారు. తరువాత గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా విద్యార్థులకు చేతులు శుభ్రంగా కడగడం ద్వారా వ్యాధులను నివారించే పద్ధతులు వివరించారు. ఉపాధ్యాయులు సబ్బుతో సరైన విధంగా చేతులు కడగడం దశలను ప్రత్యక్షంగా ప్రదర్శించి, పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు క్లీన్ హాండ్స్, హెల్త్ లైఫ్ అనే నినాదాలతో ప్రదర్శనలు ఇచ్చి, పరిశుభ్రతపై పోస్టర్లు, నినాదాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల ల్యాండ్ ఆక్విజేషన్ పురోగతిపై సమీక్ష




**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల ల్యాండ్ ఆక్విజేషన పురోగతి పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్వో విజయ లక్ష్మి , ఆర్డిఓ నర్సంపేట ఉమారాణి నేషనల్ హైవే పిడి దివ్య గార్లతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జీ మంచిర్యాల్ వరంగల్ ఖమ్మం జిల్లాల ను కలుపుతూ ఏర్పాటు చేసిన నేషనల్ హైవే మొత్తం 165.11 హెక్టార్ల ల్యాండ్ అక్విజేషన్ కు గాను ఇప్పటివరకు 159.96 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తి అయిందని మిగతా పెండింగ్ 27.21 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ కోర్టు కేసుల తో పెండింగ్లో ఉందని ఈ పెండింగ్ అక్టోబర్ 21 వరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూమి కోల్పోయిన రైతుల నష్టపరిహారం త్వరిత గతిన చెల్లించి ల్యాండ్ ఆక్విజేషన్ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో ఇంచార్జ్ ల్యాండ్ ఆక్విజేషన్ సూపరెంటెంట్ విశ్వ ప్రసాద్, గీసుకొండ , సంగెం,పర్వతగిరి, నెక్కొండ తహసీల్దార్లు సంబంధిత పాల్గొన్నారు.

# నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి

ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్




**మహబూబాబాద్ జై భీమ్ న్యూస్**

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని గిరిజన భవన్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య జాగ్రత్తలు గురించి వివరించారు. గర్భిణీ స్త్రీ పేరును నమోదు చేసిన నాటి నుండి, ఆమెకు అవసరమైన పోషకాహారం, రక్తహీనత నివారణ చర్యలు, సమయానికి టీకాలు అందించే విధంగా పర్యవేక్షణ జరగాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి, పిల్లలు జన్మించిన తర్వాత పోలియో, ఇతర టీకాలు సమయానికి వేయడం ద్వారా పోలియో రహిత తెలంగాణ సాధించాలని సూచించారు. బాల్యవివాహాలు, బాల కార్మికత్వం వంటి సామాజిక సమస్యలను అరికట్టేందుకు సమాజం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. చిన్నపిల్లలు పనిలో కాకుండా పాఠశాలలో ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. అలాగే ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు వారిని అబార్షన్ చేయకూడదని, అమ్మకానికి గురిచేయకూడదని, వారిని సంరక్షించి, విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పప్పుదినుసులు, బాలామృతం వంటి పోషకాహార పదార్థాలు సమయానికి అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుక, చిన్నారులకు విద్యాభ్యాసం, అన్నప్రసన్న కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ ఆశీర్వచనాలు అందించి పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శిరీష, వీడబ్ల్యూ సబిత, ఏసీడీపీఓ అఖిల, మహబూబాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షులు అజ్మీర్ సురేష్ నాయక్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించిన ఆసియాను ఘనంగా సన్మానించిన ప్రిన్సిపాల్ నీరజ రెడ్డి




**హన్మకొండ జై భీమ్ న్యూస్**

వరల్డ్ కరాటే మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నైలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్‌లో హనుమకొండ జిల్లా తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ విద్యార్థిని ఆసియా (బ్లాక్ బెల్ట్) విశిష్ట ప్రతిభ కనబర్చి ప్రపంచస్థాయిలో నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ నీరజ రెడ్డి ఆసియాను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని 20 రాష్ట్రాల నుండి సుమారు 3,000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో ఆసియా పంచెస్, కిక్స్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం విశేషం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నీరజ రెడ్డి మాట్లాడుతూ – చదువుతో పాటు బాలికలకు ఆత్మరక్షణకు సంబంధించిన శిక్షణ ఎంతో అవసరం. ఆసియా సాధించిన విజయం ఇతర విద్యార్థినులకు ప్రేరణగా నిలుస్తుంది," అన్నారు. చెన్నైలో ఐదు గంటలపాటు కొనసాగిన డబ్ల్యూకేఎంఎ లైవ్ అటెంప్ట్ కార్యక్రమంలో ఆసియా క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తితో పాల్గొని రాష్ట్ర ప్రతిష్ఠను పెంచిందని తెలిపారు. బాలికలు సెల్ఫ్ డిఫెన్స్ వంటి క్రీడల్లో చురుకుగా పాల్గొంటే సమాజంలో భద్రతా చైతన్యం పెరుగుతుందని ప్రిన్సిపాల్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్కూల్, కాలేజ్ పీడీ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు సిబ్బంది పాల్గొని ఆసియాను అభినందించారు.

## జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ. డాక్టర్ కడియం కావ్య

పశువైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం




**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

పశువైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం వడ్డేపల్లిలోని పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, పశు సంపద అనేది ఎంతో విలువతో కూడుకున్నదని అన్నారు. గతంలో పశుసంపద పశువులు, గొర్రెలు, మేకలు, ఆవులను ఒక ఆస్తిగా చెప్పుకునే వాళ్లని ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం బాధాకరం అన్నారు. పాడి రైతులు పశు సంపదపై దృష్టి సారించి ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాడి రైతులు పశువుల వ్యాధుల పట్ల అవగాహన లేకపోవడం వల్ల పాల ఉత్పత్తి తగ్గిపోవడం, అకాల మరణాలు సంభవించడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అలాంటి నష్టాలు జరగకుండా పాడి రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువులకు ఇప్పించి పశు సంపాదన కాపాడుకోవాలని ఎంపీ సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కల్పిస్తున్న అవకాశాలను పాడి రైతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి రైతులు పశు సంపదపై దృష్టి సారించి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పశుసంవర్ధక శాఖ ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరిన్ని చేపట్టి పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశుసంవర్ధక శాఖ సమస్యలపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకృష్ణ, వైద్యులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ వినతి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) బలోపేతం కోసం జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ నేతృత్వంలో జిల్లా కమిటీ సభ్యులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ – సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే ప్రతి జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం అత్యవసరం. గ్రామపంచాయతీ స్థాయి వరకు సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలి. చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రజలకు వెల్లడించాల్సిన సమాచారాన్ని స్వచ్ఛందంగా అందుబాటులో ఉంచాలి," అని తెలిపారు. అలాగే సెక్షన్ 26 ప్రకారం ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దరఖాస్తుదారుల రక్షణకు సంబంధించిన మెమో నం. 33086ను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీఐ దరఖాస్తుదారుల వివరాలు బహిర్గతం కాకుండా చూసుకోవాలని, నిర్ణీత గడువులోపు సమాచారం అందించేందుకు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే సమాచార హక్కు కార్యక్రమాలకు సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కూడా ఆయన కోరారు. సమాచార హక్కు చట్టం సొసైటీ ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో చట్టం అమలుకు నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి, గ్రామస్థాయి వరకు సమాచార బోర్డుల ఏర్పాటు పై తగిన సూచనలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కబీర్, ప్రధాన కార్యదర్శి వంగారి ప్రవీణ్, సలహాదారులు రామ్టెంకి కృష్ణ, ఉపాధ్యక్షులు జాడి ప్రవీణ్, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జాడి రవిదాస్, కమిటీ సభ్యులు ఐటం కిరణ్, సురేష్, మండల అధ్యక్షులు సుధాకర్, అజిత్, వాంకిడి మండల సభ్యులు శ్రీనివాస్, తిరుపతి, కాగజ్‌నగర్ మండల కమిటీ సభ్యులు మద్దెల సురేష్, సిర్పూర్ మండల కమిటీ సభ్యులు ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో 58 అడుగుల పొట్టిశ్రీరాములు విగ్రహం

నమూనాలు పరిశీలించిన సిఎం చంద్రబాబు

**అమరావతి,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం నమూనాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి త్యాగానికి ప్రతీకగా నామకరణం చేశారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో కేటాయించిన 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్, పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి జరగబోతోంది. ఆ రోజు నాటికి ఈ స్మృతివనంలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ÷రిట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి సేవలు చిరస్మరణీయం

**ప్రజల భద్రతకై అంకితభావంతో పనిచేసిన ప్రజా సేవకుడు**

**న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసిన పోలీస్ అధికారి ఏసిపి విష్ణుమూర్తి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

పోలీస్ శాఖలో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల అంకితభావానికి మారుపేరుగా నిలిచిన ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి ఇక లేరన్న వార్త పోలీసు వర్గాలను, ప్రజలను తీవ్ర విషాదంలో ముంచింది. గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన ఆయన మరణం పోలీస్ శాఖకు తిరిగిరాని లోటుగా మారింది. పల్లవపాడు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన విష్ణుమూర్తి 1991లో ప్రొబేషనరీ ఎస్సైగా పోలీస్ శాఖలో చేరి, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో కీలక బాధ్యతల్లో విధులు నిర్వహించారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ ఏసీపీగా ఉన్న సమయంలో ఆయన చేసిన విధి నిర్వహణ, ప్రజలతో మమకారం, నేర నిరోధక చర్యలు విశేషంగా నిలిచాయి. సేవా పట్ల నిబద్ధత కలిగిన అధికారి అయిన విష్ణుమూర్తి ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేవారు. ఎటువంటి ఒత్తిడులు, పరిస్థితులు ఎదురైనా న్యాయబద్ధంగా వ్యవహరించి పోలీస్ శాఖ గౌరవాన్ని నిలబెట్టారు. విధి నిర్వహణలో ధైర్యం, క్రమశిక్షణ, కట్టుబాటు ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయి. తాజాగా, పుష్ప%-%2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన ధైర్యంగా వ్యవహరించడం, బాధితుల పట్ల సానుభూతి చూపించడం ప్రజల హృదయాలను తాకింది. ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, ఆయన మీడియా ముందు సమర్థవంతంగా స్పందించి పోలీస్ శాఖ ప్రతిష్ఠను కాపాడారు. సబ్బతి విష్ణుమూర్తి సమాజ సేవలోనూ చురుకుగా వ్యవహరించారు. విధి నిర్వాహణలో ఎప్పుడూ ప్రజల భద్రతను మొదటి ప్రాధాన్యతగా పరిగణించారు. ప్రజల కోసం, న్యాయం కోసం పోలీస్ సేవ అనేది పవిత్ర కర్తవ్యమనే భావనతో ఆయన జీవించారు అని సహచర అధికారులు, స్నేహితులు స్మరించారు. అక్టోబర్ 5న ఆయన హఠాత్తుగా గుండెపోటుతో మరణించడంతో పోలీస్ శాఖ, ప్రజల్లో తీవ్ర విచారం వ్యక్తమైంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, సహచరులు ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. పోలీస్ శాఖలో దాదాపు మూడు దశాబ్దాలపాటు విశిష్ట సేవలు అందించిన ఆయన పేరు పోలీస్ చరిత్రలో చిరస్మరణీయం కానుంది. ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి నిజాయితీ, ధైర్యం, సేవా తపన పోలీస్ సిబ్బందికి, యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది.



# వైజాగ్‌లో గూగుల్‌తో బాబు పోస్ట్

**అమరావతి,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

గూగుల్ పెట్టుబడులపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. వైజాగ్ పేరులో గూగుల్ లోగో ప్రతిబింబించేలా డిజైన్ చేసిన పోస్టర్‌ను ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వైజాగ్‌లో జి లోగోను చేర్చి సముద్రతీరాన్ని బ్యాక్ గ్రౌండ్‌లో ఉంచి పోస్టర్ విడుదల చేశారు. 15 బిలియన్ డాలర్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్ పెట్టుబడితో దేశం చూపు విశాఖ వైపు మారింది. దీనిని ప్రతిబింబించేలా వైజాగ్‌కు గూగుల్ అంటూ.. వైజాగ్ పేరును, గూగుల్ లోగోను ఆయన పోస్ట్ చేశారు.

# మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాం

**బీహార్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవండి**

**బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం**

**న్యూఢిల్లీ,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువయ్యేందుకు బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని ప్రధాని మోడీ సూచించారు. అక్కడ అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను నేరుగా కలుసుకుని తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారంనాడు సంభాషించారు. 'ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరఫున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలకు, పౌరులకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ది చూకూరుతోందో ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జీవికా యోజన' పథకంలో లబ్దిదారుగా ఉన్న పూర్ణియాకు చెందిన బీజేపీ కార్యకర్త మేఘా దేవితో మోదీ మాట్లాడుతూ, మహిళా లబ్దిదారులను కలుసుకుని ప్రభుత్వ పథకాలతో వారికి ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించాలని సూచించారు. దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ది చేకూరుతోందో వివరించాలని, అందుకు సంబంధించిన డాటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. స్థానిక మహిళా గ్రూపులను కలుసుకుని వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని పేర్కొన్నారు. ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు. ఉమెన్ ఎంఎ÷-లాయిమెంట్ స్కీమ్ ద్వారా బీహార్‌లోని 1.2 కోట్ల మంది మహిళలకు లబ్ది చేకూర్చామని చెప్పారు. కేంద్రం, నితీష్ కుమార్ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న పథకాల లబ్దిదారుల జాబితాను తయారు చేసుకోవాలని, సంక్షేమ పథకాల సక్సెస్ స్టోరీలతో కూడిన వీడియోలను తమతమ ఏరియాల్లోని కుటుంబాలకు షేర్ చేయాలని దిశానిర్దేశర చేశారు. ఓటింగ్‌ను పండుగలా జరుపుకోవాలని, కమ్యూనిటీ స్ఫూర్తిని పటిష్ఠం చేసేందుకు బూత్ టీమ్‌లు లంచ్ షేర్ చేసుకోవాలని అన్నారు. ఆర్జేడీ హయాంలోని ఆటవిక రాజ్యంలో ఎన్నో అకృత్యాలు జరిగాయని, అప్పటి తప్పిదాల పాలన, ప్రస్తుత అభివృద్ధి పాలనకు మధ్య తేడాను యువతకు తెలియజేసే ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 'బూత్ పటిష్ఠంగా ఉంటే విజయం మరింత పటిష్టంగా ఉంటుంది' అంటూ కార్యకర్తలను మోదీ ఉత్సాహపరిచారు.

# అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉపయోగం**

**ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడి**

**బెంగళూరు,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిష ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచు కున్నామన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి. నారాయణన్ గగన్‌యాన్‌లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

# తమిళనాడులో బాంబు బెదిరింపులు

## కాన్సులేట్లకు బెదిరింపులతో తనిఖీలు

**చెన్నై,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. గత కొన్నాళు ్లగా ప్రముఖుల ఇళ్లు, ప్రధాన కార్యాలయాలకు బాంబు బెదిరింపులు వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా చెన్నైలోని పలు విదేశీ రాయబార కార్యాలయాలతో పాటు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోకు ఈ తరహా బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. చెన్నై లోని అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ వచ్చాయి. బాంబు పేలుళ్లు జరగనున్నట్లు ఆ సందేశాల సారాంశం. దీంతో పోలీసులు ఆయా కార్యాలయాల వద్ద ముమ్మరంగా సోదాలు చేపట్టారు. టి.నగర్‌లోని ఇళయరాజా స్టూడియోకు మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. డీజీపీ ఆఫీసుతో పాటు ఇళయరాజాకు మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే బాంబ్ స్క్వాడ్‌తో స్టూడియోకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అయితే, అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో దాన్ని నకిలీ బెదిరింపుగా తేల్చారు. ఇదే మెయిల్ అడ్రస్‌తో గత కొన్ని వారాలుగా చెన్నైలోని పలువురు వీఐపీలకు ఇదేతరహా బెదిరింపులు వచ్చినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కూకట్‌పల్లిలో ఇంటి గేటుకు అడ్డంగా బైకులు పార్క్ చేయొద్దన్నందుకు దంపతులపై దాడి



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఇంటి ముందు బైకులు పార్క్ చేయొద్దని చెప్పిన దంపతులపై యువకుల గుంపు దాడి చేసిన ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. ఈ సంఘటన కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్%-%5లో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం, తమ ఇంటి ముందు హాస్టల్ యువకులు తరచూ బైకులు పార్క్ చేస్తుండటంతో పలుమార్లు అలా చేయొద్దని హెచ్చరించారని తెలిపారు. అయితే యువకులు పట్టించుకోకపోవడంతో మరోసారి వాగ్వాదం తలెత్తింది. ఈ క్రమంలో సుమారు 30 మంది హాస్టల్ యువకులు కలిసి దంపతులపై దాడి చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. తమ ఇంటి ముందు పార్క్ చేసిన బండి సీటు కవర్ చినిగిపోయిందనే కారణంతో యువకులు ఆగ్రహానికి లోనై దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాధితుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీ.ఎం రేవంత్ రెడ్డి ని స్వాగతం పలికిన జిల్లా యూత్ అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజ్





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు దొంతి కాంతమ్మ ఇటీవల మరణించిన నేపద్యం లో బుధవారం హన్మకొండ లోని పి.జె.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన స్మారక కార్యక్రమం లో పాల్గొనేందుకు విచ్చేసిన సందర్భంగా హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐ.పీ.ఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు తో కలిసి స్వాగతం పలికిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజ్.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా

**19878 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా**

**కబ్జాల చెర నుంచి రూ. 139 కోట్ల విలువైన భూమికి విముక్తి**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలో కబ్జాలను హైడ్రా బుధవారం తొలగించింది. బద్వేల్ -,ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2, లలో ఆక్రమణలకు గురైన 4 పార్కులకు హైడ్రా విముక్తి కల్పించింది. 19878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ. 139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ 1,2 పేరుతో హుడా అప్రూవల్ తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్ లో పార్కులు కబ్జాకు గురి అవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జాలు జరిగినట్టు హైడ్రా నిర్ధారించింది. ఈ మేరకు బుధవారం కబ్జాలను తొలగించింది. ప్రహరీలు నిర్మించుకొని వేసిన షెడ్డులను , రూమ్ లను హైడ్రా తొలగించింది. 3 వేలు, వెయ్యి గజాలు, అయిదు వందల గజాల చొప్పున ఆక్రమించి నిర్మించిన షెడ్డులను నేలమట్టం చేసింది. ఆక్రమణల తొలగింపు తర్వాత వెను వెంటనే ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టింది.



# కాకతీయలో ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్

**హనుమకొండ,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

కాకతీయ విశ్వవిద్యాలయం లోని బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు త్వరలో 'ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్' అమలులోకి తీసుకువస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం వెల్లడించారు. బుధవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డితో కమిటీ హాల్‌లో జరిగిన ప్రిన్సిపాళ్ల సమావేశంలో దీని గురించి చర్చించిన్నట్లు ఆయన రామచంద్రం తెలిపారు

# కబడ్డీ పోటీల్లో సత్తాచాటిన శ్రీ గ్లోబల్ విద్యార్థినిలు

**సుస్మిత సారధ్యంలో కొనసాగిన విజయాల పరంపర.**
**మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించిన సుస్మిత జట్టు**
**పలువురు అభినందనలు**

**చింతకాని జై భీమ్ న్యూస్**

మండల స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలో శ్రీ గ్లోబల్ విద్యార్థినిలు సత్తా చాటారు. మండల పరిధిలోనీ రామకృష్ణాపురం సెయింట్ థెరిసా పాఠశాలలో బుదవారం వైభవంగా మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు ఈ క్రీడలను మండల విద్యాశాఖ అధికారి ఎస్ రామారావు జ్యోతిప్రజ్వలన చేశారు ఈ మండల స్థాయి క్రీడల్లో మండలంలోని ప్రభుత్వ , ప్రైవేటు, గురుకుల పాఠశాలలు సంబంధించిన విద్యార్థినిలు ఈ క్రీడల్లో పాల్గొన్నారు కబడ్డీ బాలికల పోటీలో అండర్ 17 బాలికలకు కబడ్డీ మొదటి బహుమతి శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినిలు గార్లపాటి సుస్మిత సారధ్యంలో కబడ్డీ పోటీల్లో విజయం పరంపర కొనసాగించి మొదటి బహుమతిని సాధించారు రెండో బహుమతి జడ్పిహెచ్ఎస్ లచ్చగూడెం,అదేవిధంగా అండర్ 14 బాలికల కబడ్డీ మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ పందిళ్ళపల్లి, రెండో బహుమతి శ్రీ గ్లోబల్ హైస్కూల్ ఖో ఖో బాలికలు అండర్ 17 జడ్పీహెచ్ఎస్ కోదుమూరు కేజీబీవీ చింతకాని, అండర్ 14 బాలికలు జడ్పీహెచ్ఎస్ కోదుమూరు కేజీబీవీ చింతకాని, వాలీబాల్ విభాగంలో అండర్ 17 కేజీబీవీ చింతకాని, జడ్.పి.హెచ్.ఎస్ రామకృష్ణాపురం, అండర్ 14 కేజీబీవీ చింతకాని, జడ్.పి.హెచ్.ఎస్ కోదుమూరు సాధించడం జరిగింది. ఈ పోటీలకు కన్వీనర్ గా స్టీఫెన్ వ్యవహరించరు క్రీడలకు ప్రిన్సిపల్ సంతోష్, మండల సెక్రెటరీ సిహెచ్ కృష్ణయ్య, పీడీలు పూనాటి వెంకటేశ్వర్లు, జి. సైదేశ్వరరావు, వి. కృష్ణారావు, జి. నాగేశ్వరరావు, జి. వెంకటేశ్వర్లు ,ఈశ్వరి ఎం, సుధాకర్ మండలంలోని వివిధ పీడీలు సహాయ సహకారాలు అందించారు. ఈ మండల స్థాయి పాఠశాల క్రీడల్లో రాణించినటువంటి శ్రీ గ్లోబల్ హై స్కూల్ లో సీనియర్ బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి అందుకున్న సుస్మిత జట్టును, బాలికల కబడ్డీ జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, పలువురు ప్రముఖులు , మేధావులు,ఉపాధ్యాయలు , ఉపాధ్యాయినీయులు తదితరులు అభినందించారు..



## శ్రీశైలం క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**శ్రీశైలం,అక్టోబర్15(జై భీమ్ న్యూస్):**

శ్రీశైలం లాంటి దివ్యక్షేత్రాన్ని మరింత తీర్చిదిద్దాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో ఒకే ప్రాంగణంలో స్వామివారి జ్యోతిర్లింగం, అమ్మవారి శక్తిపీఠం ఉండటం దేశంలోనే ఎక్కడా లేని విశేషమని అభివర్ణించారు. శ్రీశైలం క్షేత్రంలో స్వామివారిని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దివ్యక్షేత్రానికి వచ్చి స్వామివారి, అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటారని చెప్పుకొచ్చారు. శ్రీశైల క్షేత్రం చుట్టుపక్కల ఉన్న అనేక ఆలయాలను కూడా ఈ ఆలయం పరిధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం మాస్టర్ ప్లాన్ ఇప్పటికే చాలావరకు పూర్తయ్యిందని... తుది మెరుగులు దిద్దాల్సి ఉందని తెలిపారు. చిన్న చిన్న మార్పులు చేసి విడుదల చేస్తామని వివరించారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. క్కువ మంది భక్తులని ఇక్కడకు ఆకర్షించేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. జ్యోతిర్లింగాల్లోనూ, అష్టాదశ శక్తి పీఠాల్లోనూ ప్రముఖమైనదిగా శ్రీశైలం ఆలయాన్ని తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు. ప్రణాళికాబద్ధంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముందుకు వెళ్తున్నారని ఉద్ఘాటించారు. పని చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో రేపు(గురువారం) కర్నూలు సభలో ప్రధానమంత్రి నరేద్ర మోదీ, సీఎం చంద్రబాబు చెబుతారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

**సంగారెడ్డి,అక్టోబర్15(జై భీమ్ న్యూస్):**

ఎదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని కేతావత్ శర్మన్ నాయక్ (55) అనే వ్యక్తి మృతి చెందారు. సంఘటన చిలిపిచెడ్ మండలం సోమక్కపేట్ శిలంపల్లి రోడ్ మార్గంలో జరిగింది. ఎస్సై నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. రహీంగూడ తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంబర్య తాండకు చెందిన కేతావత్ శర్మన్ నాయక్ (55) శిలాంపల్లి నుండి తన ఇంటికి వస్తున్న మార్గమధ్యంలో రెండు బైకులు ఢీకొని శర్మన్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. సోమక్కపేట గ్రామానికి చెందిన బందేల్లి, గంగిరెడ్డుల గూడెంకు చెందిన శ్రీనుకు గాయాలు కాగా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.మృతున్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింలు తెలిపారు.

## హ్యామ్ రోడ్ల నిర్మాణంపై నేటి కేబినేట్‌లో నిర్ణయం

**అధికారులతో సమీక్షించిన మంత్రికోమటిరెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్15(జై భీమ్ న్యూస్):**

హ్యామ్ రోడ్లు, టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు ప్రాజెక్టులపై చర్చించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిన కారణంగా, ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రోడ్లు, భవనాలు శాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేటి కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎర్రమంజిల్ ప్రధాన కార్యాలయంలోని సమావేశంలో మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ల నిర్మాణంపై సీరియస్‌గా ఉన్నారని, రాష్ట్రంలో నాణ్యమైన రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని దృష్టి సారిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రేపు క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయం రాష్ట్ర రోడ్ల నిర్మాణానికి మైలురాయిగా ఉంటుందని, వచ్చే 30 నెలల్లో తెలంగాణలో 'దేశంలోనే బెస్ట్ రోడ్స్' అనే పేరుని అందించగల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రోడ్ల నిర్మాణం దశలవారీగా, హ్యామ్ విధానం ప్రకారం అమలు చేయబడనుంది. అదేవిధంగా, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచి, అత్యంత త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

## పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు

**డిప్యూటి సిఎం పవన్‌తో ఉద్యోగ సంఘాల భేటీ**

**అమరావతి,అక్టోబర్15(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుంది. రూర్బన్ పంచాయతీలు గుర్తించినవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము అన్నారు. ఇక, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు పవన్ కల్యాణ్? స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము అని తెలిపారు. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం అన్నారు పవన్. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించి? వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

## దుశ్శాసనులను మించిన మంత్రులు

**మహిళలను అవమానించడం సరికాదు**
**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం**

**హైదరాబాద్,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

భర్తను కోల్పోయి బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామా, సీరియల్ అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసనుడిని మించిపోయిందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎట్లయినా గెలవాలని మహిళలను అవమానించేలా ఘోరమైన సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. ఇందిరా గాంధీ చనిపోతే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు మీ దృష్టిలో అది కూడా సీరియల్, డ్రామానేనా? అని ఆర్ఎస్పీ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ అన్న మాటలు చూస్తే.. ఇలాంటి మంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని అనిపిస్తుంది. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామాలు చేయడం అందరికీ వచ్చు.. ఇది సినిమా కాదు సీరియల్ కాదు అనడం సరికాదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు చాలా మంది కన్నీళ్లు పెట్టారు.. అది కూడా డ్రామాలేనా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మాగంటి సునీత జామా మసీదు ఎదుట రోడ్డు మీద నిలబడి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచితే కేసు నమోదు చేశారు. ఆమె మసీదులోకి వెళ్లలేదు, రోడ్డు మీద నిలబడి ప్రచారం చేయడం ఏ రకంగా నేరం అవుతుంది. డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు చేయగానే వెంటనే మాగంటి సునీత మీద, ఆమె కూతురు చిన్న అమ్మాయి అక్షర మీద కేసు నమోదు చేశారు. అలానే ఇతరులు అని మెన్షన్ చేశారు.. ఎందుకంటే ఇంకెవరైనా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో తిరిగితే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైళ్లలో వేయాలని చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే అది ఒక డ్రామా, సీరియల్ అని అన్న పొన్నం ప్రభాకర్‌కు మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద నోటీసులు ఇచ్చారా? కేటీఆర్ మహిళలు బస్సులో ప్రయాణిస్తుంటే చేయని కామెంట్‌కు ఆయనకు నోటీసులు ఇచ్చి మహిళా కమిషన్‌కు వచ్చేదాకా పట్టుబట్టారు కదా.. ఇప్పుడు పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు ఇవ్వరా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## గూగుల్ సెంటర్ రాకపై హర్షం

**బైక్ ర్యాలీ నిర్వహించిన టిడిపి నేతలు**

**విశాఖపట్టణం,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

విశాఖ జిల్లాలోని ఆనందపురం మండలం తరులవాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ తెదేపా నాయకులు బుధవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు ఆనందపురం కూడలి నుంచి తర్లివాడ గ్రామం వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ పాల్గొని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ ద్వారా సుమారు రూ. 55 వేల కోట్ల పెట్టుబడులు తర్లవాడలో పెట్టనున్నారని పేర్కొన్నారు. దీంతో భీమిలి నియోజకవర్గం దిశ దశ మారనున్నట్లు పేర్కొన్నారు. తరులవాడలో డేటా సెంటర్ ఏర్పాటు కోసం 200 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందుకోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని రాక కోసం రవాణా ఏర్పాట్లు

**బస్సుల సమీకరణపై మంత్రుల సమీక్ష**

**కర్నూలు,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**

ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లపై ఏపీ మంత్రులు సమీక్షించారు. కర్నూలులోని ఓ ప్రైవేటు హోటల్‌లో రవాణాశాఖ అధికారులతో మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమావేశమయ్యారు. బస్సుల ఫిట్‌నెస్, సభా ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు, సభకు భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా పికప్, డ్రాపింగ్ వంటి అంశాలపై దృష్టిసారించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా సకాలంలో సభావేదికకు బస్సులు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కర్నూలు రీజినల్ ఆర్టీసీ ఛైర్మన్ నాగరాజు, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు

## ఆన్‌లైన్ మోసాలపై పోలీసుల హెచ్చరిక

**ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దని సూచన**

**హైదరాబాద్,అక్టోబర్15(జై భీమ్ న్యూస్):**

ఆన్‌లైన్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. దీపావళితో పాటు రాబోయే పండుగల సందర్భంగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫేక్ ఈ కామర్స్ వెబ్‌సైట్లు, మాల్వేర్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫెస్టివల్ డిస్కౌంట్ల పేరుతో బ్యాంక్ వివరాలు, క్రెడిట్ కార్డ్ సమాచారంతో మోసాలకు సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సాప్, ఞాఓఞా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ ద్వారా ఫేక్ షాపింగ్ లింక్‌లపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. నమ్మకమైన ఈ కామర్స్ వెబ్‌సైట్లలో మాత్రమే షాపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని ఖాతాలకు 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ (2ఈం) ఆప్షన్ ఏర్పాటు చేసుకోవాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

## కాందహార్‌లో పాక్ వైమానిక దాడులు

**12మంది అఫ్గన్ పౌరుల మృతి**

**ఇస్లామాబాద్,అక్టోబర్15(జై భీమ్ న్యూస్):**

కాందహార్ ప్రావిన్స్‌లోని పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ దళాలు జరిపిన వైమానిక దాడుల్లో 12మందికి పైగా ఆఫ్ఘన్ పౌరులు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇది తాలిబన్ - పాకిస్థాన్ దళాల మధ్య తాజాగా కాల్పులకు దారితీశాయి. దీంతో రెండు పాత మిత్రదేశాల మధ్య వైరం తీవ్రతరమైంది. దీనిపై ఇరుపక్షాలూ ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకున్నాయి. బుధవారం ఉదయం, కాందహార్‌లోని స్పిన్ బోల్డాక్ జిల్లాపై పాకిస్థాన్ దళాలు తేలికపాటి, భారీ ఆయుధాలతో దాడులు ప్రారంభించాయి. ఫలితంగా 12మందికి పైగా ఆఫ్ఘాన్ పౌరులు అమరులయ్యారు. కనీసం 100 మంది గాయపడ్డారని ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ తెలిపారు. పాకిస్థాన్ చేసిన దాడి.. ఒక నివాస భవనాన్ని తాకడంతో ఆ ఇంట్లో చాలామంది పిల్లలు చనిపోయినట్టు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆఫ్ఘన్ దళాలు కూడా ప్రతీకార చర్యకు దిగాయి. కాగా, పాకిస్థాన్ జరిపిన దాడిలో 15మంది పౌరులు మరణించారని ంఈఖ వార్తా సంస్థ నివేదించింది. గాయపడిన వారిలో 80మందికి పైగా మహిళలు, పిల్లలు ఉన్నారని తెలిపింది. బుధవారం నాడు కాబూల్ శివార్లలో ఒక ఇంధన ట్యాంకర్ పేలింది. ఫలితంగా, భారీ అగ్నిప్రమాదం సంభవించిందని టోలోన్యూస్ నివేదించింది. వివాదం తగ్గే సూచనలు కనిపించకపోవడం, పాకిస్థాన్ మంత్రులను చర్చలకు ఆఫ్ఘనిస్తాన్ అనుమతించకపోవడంతో మధ్యవర్తులుగా వ్యవహరించడానికి ఖతార్, సౌదీ అరేబియాకు ఇస్లామాబాద్ ఫోన్ చేసినట్టు తెలుస్తోంది.

## ఓయూ డిస్టెన్స్ ఎంసిఎ పరీక్షలు ఖరారు

**హైదరాబాద్,అక్టోబర్15(జై భీమ్ న్యూస్):**


ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే ఎంసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

## సుబేదారి మహిళా కాలేజీలో ఎంబిఎ,ఎంసిఎ సీట్ల భర్తీ

**హనుమకొండ,అక్టోబర్15(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఐసెట్- 2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా 2025-26 విద్యాసంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం సుబేదారి యూనివర్సిటీ మహిళా కాలేజీలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు కొన్ని సీట్లు ఉన్నాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 17 నుంచి 21 వరకు స్పాట్ అడ్మిషన్ కోసం ఈ కళాశాలలో హాజరుకావచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్. సోజన్య తెలిపారు. సీట్ల ఖాళీల వివరాలు కాలేజీ నోటీసు బోర్డు బిణతిఇ।బి.నితిఇ.తిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, అడ్మిషన్లు టీజీఐసెట్-2025 సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవ్వబడతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE



# చార్మీతో రిలేషన్ షిప్ వార్తలపై క్లారిటీ ఇచ్చిన పూరి జగన్నాథ్

టాలీవుడ్ డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, నటి-నిర్మాత ఛార్మీ కౌర్ మధ్య ఉన్న బంధంపై సోషల్ మీడియాలో ఎప్పటినుంచో వస్తున్న పుకార్లకు ఆయన మరోసారి తనదైన శైలిలో ముగింపు పలికే ప్రయత్నం చేశారు. తమ మధ్య ఉన్నది కేవలం స్నేహబంధమేనని, రొమాంటిక్ సంబంధం ఉందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఈ విషయంపై ఇటీవల స్పందించిన పూరీ జగన్నాథ్, "ఛార్మీ నాకు తన 13వ ఏట నుంచే తెలుసు. గత 20 సంవత్సరాలుగా మేమిద్దరం మంచి స్నేహితులుగా ఉన్నాం. కలిసి ఎన్నో సినిమాలకు పనిచేశాం. కానీ మా మధ్య ఎలాంటి రొమాంటిక్ వ్యవహారం లేదు" అని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో యువత కారణంగానే ఇలాంటి పుకార్లు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పుకార్లు రావడానికి గల కారణాన్ని విశ్లేషిస్తూ, "ప్రస్తుతం ఛార్మీకి ఇంకా పెళ్లి కాలేదు, తను సింగిల్‌గా ఉంది కాబట్టే ఈ రూమర్లు ఇంత బలంగా వస్తున్నాయి. ఒకవేళ ఆమె వయసు 50 ఏళ్లు ఉండి, వేరొకరితో పెళ్లి జరిగి ఉంటే ఈ విషయం గురించి ఎవరూ పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఆమె ఒంటరిగా ఉండటమే ఇలాంటి వార్తలకు కారణమవుతోంది" అని పూరీ వివరించారు. తమ మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమేనని, అది ఎప్పటికీ శాశ్వతంగా ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. ఈ వ్యాఖ్యలతో పూరీ తనకూ, ఛార్మీకి మధ్య ఉన్న బంధంపై వస్తున్న ఊహాగానాలకు మరోసారి చెక్ పెట్టారు.



# మేనల్లుడు సాయి దుర్గా తేజ్ బర్త్‌డే.. మామ పవన్ కల్యాణ్ స్పెషల్ విషెస్

టాలీవుడ్ యువ కథానాయకుడు, మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఓ అభినందన సందేశాన్ని పోస్ట్ చేశారు. మేనల్లుడిపై ప్రశంసలు కురిపిస్తూ, ఆయన వ్యక్తిత్వాన్ని, పని పట్ల అంకితభావాన్ని కొనియాడారు. "యువ కథానాయకుడు సాయి దుర్గా తేజ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు" అంటూ పవన్ తన పోస్ట్‌ను ప్రారంభించారు. 'కష్టే ఫలి' అనే మాటను సాయి తేజ్ చిత్తశుద్ధితో ఆచరిస్తాడని, చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన మొదటి రోజు నుంచి నేటి వరకు అదే తపనతో పనిచేస్తున్నాడని ప్రశంసించారు. నటుడిగానే కాకుండా సామాజిక స్పృహ కలిగిన బాధ్యతాయుతమైన పౌరుడిగా తేజ్‌ను ఆయన అభినందించారు. వర్తమాన అంశాలపై స్పందిస్తూ రహదారి భద్రత, సోషల్ మీడియాలో నెలకొన్న ప్రతికూల ధోరణులపై సాయి తేజ్ ప్రజలను చైతన్యపరచడం అభినందనీయమని పవన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కథానాయకుడిగా మరిన్ని గొప్ప విజయాలు అందుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తన సందేశాన్ని ముగించారు. పవన్ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.





# చిరంజీవి సినిమాలో బంపర్ ఆఫర్ కొట్టేసిన కేరళ బ్యూటీ

'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కలయికలో రాబోతున్న కొత్త సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 5వ తేదీన పూజ కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి. పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ను ఎంపిక చేశారని సమాచారం. ఇప్పటికే ప్రభాస్ సరసన నటిస్తున్న మాళవిక, గతంలో 'తంగలాన్'లో విక్రమ్, మలయాళంలో మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్లతో కలిసి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు మెగాస్టార్‌తో జతకట్టే అవకాశం దక్కించుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుండగా, 'మిరాయ్' చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. చిరంజీవి పుట్టినరోజున అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చిరంజీవి వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీదున్నారు. ఇప్పటికే యంగ్ డైరెక్టర్ వసిష్ఠతో 'విశ్వంభర' చిత్రాన్ని పూర్తి చేయగా, మరోవైపు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేస్తున్న సినిమా చివరి దశ చిత్రీకరణలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తికాకముందే బాబీతో మరో సినిమాను మొదలుపెడుతుండటం ఆయన స్పీడ్‌కు అద్దం పడుతోంది.

# కష్టాలు దాచేసిన రంగనాథ్

రంగనాథ్ .. వెండితెరపై ఓ నిండుదనం. రంగనాథ్ తెలుగు తెరపై ఒక పెద్దరికం. రాజసం .. హుందాతనం .. గాంభీర్యం .. ఇలాంటివన్నీ కలిపి ఒక్కటిగా పెట్టుకున్న పేరే రంగనాథ్. ఆయన ఎదురుగా నిలబడటానికీ .. ఆయన కళ్లలోకి చూస్తూ డైలాగ్ చెప్పడానికి చాలామంది ఆర్టిస్టులు కంగారు పడిన సందర్భాలు ఉన్నాయి. ఆయన వాయిస్ ధాటిని తట్టుకుని నిలబడగలిగిన ఆర్టిస్టులు ఆ తరంలో చాలా తక్కువమంది ఉన్నారని చెప్పాలి. అలాంటి రంగనాథ్ ఆ మధ్య ఈ లోకం నుంచి నిష్క్రమించారు. అప్పట్లో అదంతా హడావిడిగా జరిగిపోయింది. కానీ రీసెంటుగా రంగనాథ్ తనయుడు నాగేంద్ర కుమార్ 'సుమన్ టీవీ'కి ఒక ఇంటర్వ్యూ ఇచ్చారు. రంగనాథ్ పడిన ఇబ్బందులను గురించి ఆయన చెబుతూ ఉంటే, నిజంగా అభిమానులు చాలా బాధపడుతున్నారు. ఆయన ఆత్మాభిమానమే ఆత్మహత్యకు కారణమైందని తెలిసి 'అయ్యో పాపం' అనుకుంటున్నారు. "అనారోగ్యంతో ఉన్న భార్యను చూసుకోవడం కోసం రంగనాథ్ అవకాశాలు వదులుకున్నారు. 2500 రెంట్ కట్టే డబ్బు లేక, అక్కడి నుంచి 800 రెంట్ గల సింగిల్ బెడ్ రూమ్ కి మారినట్టుగా నాగేంద్రకుమార్ చెప్పారు. తాము పడుకోవడానికి కూడా అది సరిపోయేది కాదని అన్నారు. ఆయన సంపాదనతో ఏ దానధర్మాలు చేశారో తెలియదని చెప్పారు. ఎలాంటి నటుడు? ఎలాంటి ప్రయాణం? ఎలాంటి పరిస్థితి? అనుకుంటూ ఆయన అభిమానులు బాధపడుతున్నారు.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM